క్లుప్తంగా

'ఐటీ హబ్ ప్రారంభానికి రండి'

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఐటీ హబ్‌తో పాటు పలు అభివృద్ధి ప్రారంభ కార్యక్రమాలకు హాజరు కావాలని సెక్రటేరియేట్‌లో మంత్రి కేటీఆర్‌ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆయన పాటు పలువురు బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్‌ను కలిశారు.

పాల కంకులు పుస్తకం ఎంపిక

నిజామాబాద్ సిటీ: జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణ రెడ్డి నెలకొల్పిన ప్రతిష్టాత్మక సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు వారి ముద్రణకు మాదస్త ప్రణవి రచించిన 'పాల కంకులు' కవితా సంపుటి ఎంపికైందని ట్రస్టు కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య తెలిపారు. ఈ పుస్తకం ముద్రణ ఖర్చులన్నీ ట్రస్టు భరించి, పుస్తకాన్ని సభలో ఆవిష్కరించి, కవయిత్రికి పుస్తకాలు అందజేస్తారు.

బీజేపీ రాష్ట్ర నేతలను కలిసిన ధన్‌పాల్

సుభాష్‌నగర్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గంగాపురం కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, తదితరులను రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడితో పలు అంశాలపై చర్చించారు. ఆయన వెంట నాయకులు, కార్పొరేటర్లు పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, పంచరెడ్డి లింగం, లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, ఎర్రం సుధీర్, ఇప్పకాయల కిషోర్, వినోద్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

అమర్‌నాథ్ యాత్రికులకు భోజన సదుపాయం

నిజామాబాద్ సిటీ: అమర్‌నాథ్ యాత్రికుల కోసం సిద్దిపేట్ అన్నదాన చేయూత సంస్థ ఆధ్వర్యంలో 45 రోజులపాటు అన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ శంకరయ్య గుప్తా చారిట్రబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు జ్ఞానేంద్ర తెలిపారు. అమర్‌నాథ్ యాత్రకు వచ్చే నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా భక్తులు తన ఫోన్‌నంబర్ 9440090866 సంప్రదిస్తే అక్కడ భోజన వసతులు ఏర్పాటు చేస్తామన్నారు.

ఎమ్మెల్సీ కవిత ఇంటి ముట్టడి యత్నం

నిజామాబాద్‌నాగారం: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం చేపట్టారు. ర్యాలీగా నినాదాలు చేస్తూ ఎమ్మెల్సీ కవిత ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నించారు. నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానం

ఖలీల్‌వాడి: ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను సంస్థ గుర్తిస్తుందని ఆర్టీసీ ఇన్‌చార్జి ఆర్ఎం జానీరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఆర్ఎం కార్యాలయంలో ఆదర్శ ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానించారు. ఈ సందర్భంగా జానీరెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని, లాభాలు వచ్చే విధంగా సేవలందించాలని సూచించారు.రాష్ట్రస్థాయిలో బహుమతి పొందిన ఆర్టీసీ సిబ్బంది, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులు, దసరా, సంక్రాంతిలో ఛాలెంజ్‌ను పూర్తి చేసిన సిబ్బందిని సన్మానించారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ సరస్వతి, డిపో మేనేజర్లు ఆనంద్, వెంకటేశ్, పద్మజ పాల్గొన్నారు.

కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

డిచ్‌పల్లి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కొమిరే శ్రీశైలం డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో తెయూ ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వెంకటేశ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటాలి

నిజామాబాద్ సిటీ: వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటాలని గుండారం గ్రామ సర్పంచ్ వారం లక్ష్మణ్ రావు కోరారు. బుధవారం నిజామాబాద్ రూరల్ మండలం గుండారంలో గ్రామ సభ జరిగింది. ఈ సభలో సర్పంచ్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఆశా కార్యకర్తలు ఆరోగ్యం, పరిశుభ్రతల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే నిధులు రాగానే గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామన్నారు. కార్యదర్శి సుధాకర్‌రెడ్డి గ్రామంలో జరుగుతున్న పనుల గురించి వివరించారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు


తాడెం సబ్ స్టేషన్ వద్ద.. జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్


నగరంలో ధర్నాచౌక్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నగర మేయర్ నీతూకిరణ్, కార్పొరేటర్లు


ఇందల్వాయి మండలం గన్నారంలో..

సాక్షి నెట్‌వర్క్: వ్యవసాయానికి 3 గంటల విద్యుత్ సరిపోతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఆయన దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల విద్యుత్ అవసరం లేదని, కేవలం 3 గంటలు ఇస్తే సరిపోతుందని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేకి అని విమర్శించారు. వెంటనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత కరెంటు ఇస్తుంటే కాంగ్రెస్ నేతలకు కళ్లు మండుతున్నాయని అన్నారు.


తొర్లికొండ సబ్‌స్టేషన్ వద్ద..


డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి సబ్‌స్టేషన్ వద్ద..


సిరికొండలో ..


ధర్పల్లిలో సబ్ స్టేషన్ వద్ద ధర్నా..


మల్కాపూర్(ఏ) విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా ..


హైదరాబాద్‌లో.. ఎమ్మెల్సీ కవిత, జెడ్పీ చైర్మన్ విఠల్

ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్సే


ధర్పల్లిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నేత నర్సారెడ్డి, నేతలు


జక్రాన్‌పల్లిలో ..

డిచ్‌పల్లి/మోపాల్/ధర్పల్లి/జక్రాన్‌పల్లి:బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్, రేవంత్ రెడ్డిపై విష ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం రూరల్, అర్బన్ నియోజకవర్గాల పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ల ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన తెలిపారు. కొన్ని చోట్ల రాస్తారోకోలు, ధర్నాలు చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లలో ఏనాడు కూడా 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేయలేదని ఆరోపించారు. ఉచిత విద్యుత్తులో ఉన్న అవినీతిని రేవంత్‌రెడ్డి వెల్లడించినందుకే ఆయన మాటలు వక్రీకరించి, కాంగ్రెస్‌పై బురద చల్లుతున్నారని ఆరోపించారు. మొదటగా ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, ఆనాడు వైఎస్ఆర్ తొలి సంతకం చేసింది కూడా కరెంటుపై నేనని గుర్తు చేశారు. రైతులకు రూ.12 వేల కోట్ల విద్యుత్ బకాయిలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కు ఉంటే, బీఆర్‌ఎస్ సర్కారు విద్యుత్ సంస్థలకు రూ.60 వేల కోట్లు బకాయి పెట్టిన విషయం వాస్తవం కాదా అని ఎద్దేవా చేశారు. అనంతరం రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరుతూ విద్యుత్‌శాఖ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.


మోపాల్ మండలం తాడెం సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ నేత ముప్ప గంగా రెడ్డి ఆధ్వర్యంలో..


డిచ్‌పల్లి సబ్‌స్టేషన్ వద్ద దీక్ష చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేశ్‌రెడ్డి, పార్టీ నాయకులు

'కార్పొరేట్‌కు ఎర్ర తివాచీ పరుస్తోంది'

డిచ్‌పల్లి: సీఎం కేసీఆర్ సర్కార్ ప్రభుత్వ విద్యాప్రమాణాలను నిర్వీర్యం చేస్తూ, ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు ఎర్ర తివాచీ పరుస్తోందని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి దినేశ్ విమర్శించారు. సర్కారు బడుల్లో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల పిల్లలు చదివే విధంగా కామన్ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బుధవారం దినేష్ మాట్లాడుతూ.. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని విద్యాసంస్థలు బంద్ చేపట్టినట్లు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నవీన్‌కృష్ణ, సోమనాథ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్‌అర్బన్: మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ డిమండ్ చేశారు. బుధవారం పలు మోడల్ స్కూల్‌లను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడారు. మోడల్ స్కూల్ టీచర్లకు బదిలీలు, కౌన్సెలింగ్‌లపై పలు సూచనలు చేశారు. బదిలీలపై ఉన్న పలు సందేహాలను నివృత్తి చేశారు.

కొనసాగుతున్న సమ్మె

జక్రాన్‌పల్లి/సిరికొండ/డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో జీపీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. బుధవారం జీపీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నాలు, ఆందోళనలు చేశారు. వీరికి వివిధ పార్టీల నేతలు సంఘీభావం తెలిపి మాట్లాడారు. జీవో-60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిచ్‌పల్లిలో భిక్షాటన చేసి కార్మికులు నిరసన తెలిపారు.

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి: జీపీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఎల్‌పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ కోరారు. బుధవారం నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

సమస్యలు వెంటనే పరిష్కరించండి

జక్రాన్‌పల్లి: జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు భూమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జక్రాన్‌పల్లిలో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ మంచిది కాదు


సానిటరీ పాడ్స్ పంపిణీ చేస్తున్న డాక్టర్ భానుప్రియ

నిజామాబాద్ సిటీ: ఆరోగ్య విషయంలో అశ్రద్ధ మంచిది కాదని ప్రముఖ గైనకాలజిస్ట్ అంకం భానుప్రియ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ రూరల్ మండలం గుండారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై విద్యార్థినిలనుద్దేశించి మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా సొంత వైద్యం చేసుకోకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సందేహాలను ఆమె నివత్తి చేశారు. అనంతరం విద్యార్థినీలకు మాతశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సానిటరీ ప్యాడ్స్, ఇంటిమేట్ వాష్ బాటిళ్లు పంపిణీ చేశారు. హెచ్ఎం అహల్య, లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు ధర్మేందర్ పటేల్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షుడు జిల్కర్ విజయానంద్, తదితరులు పాల్గొన్నారు.

ఆరెకటికలకు ఎమ్మెల్యే అన్యాయం చేశారు


మాట్లాడుతున్న బిల్లీ గణేశ్

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆరెకటిక కులాలకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్యాయం చేశారని నిజామాబాద్ గోట్, ఫిష్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బిల్లీ నగేష్ ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. 100 ఏళ్ల నుంచి బోధన్ బస్టాండ్ ప్రాంతంలోని హైమదీ బజార్‌లో 2 వేల గజాల స్థలంలో మేకల వ్యాపారం చేసుకొని బతుకుతున్నామన్నారు. మమ్మల్ని అక్కడి నుంచి ఖాళీ చేసి, వేరే స్థలం ఇస్తామని మోసం చేశారని అన్నారు. వారు చూపించిన స్థలాలు సరైనవి కావని, మంచి స్థలం చూపిస్తామని ఇప్పటికీ ఇవ్వడం లేదన్నారు. హైకోర్ట్ నుంచి స్టే తెచ్చుకున్నా మున్సిపల్ అధికారులు వచ్చి మమ్మల్ని ఖాళీ చేసి వెళ్లాలని ఆదేశించారన్నారు. మాలాంటి వారిని ఇబ్బందులు గురిచేయడం సరికాదని అన్నారు. మాకు మంచి స్థలంలో 10 మడిగెలు ఇస్తే వ్యాపారం చేసుకొని బతుకుతామని అన్నారు. లేనిపక్షంలో మా ప్రాణాలు పోయినా ఈ సమస్యపై విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. సెక్రటరీ ఆనంద్ రాజు, మాణిక్, అశోక్, బిల్లి శంకర్ ,శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె ఉధృతం


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు, నేతలు


ధర్పల్లిలో కార్మికులతో మాట్లాడుతున్న అరికెల

సుభాష్‌నగర్: ఎండీఎం కార్మికుల బకాయి బిల్లులు చెల్లించాలని మూడ్రోజులుగా టోకెన్ సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు హెచ్చరించారు. బుధవారం ఎండీఎం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్నా నిర్వహించి, ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. రమేష్ బాబు మాట్లాడుతూ.. పేద పిల్లలకు బడుల్లో భోజనం వడ్డిస్తున్న కార్మికుల బిల్లుల విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు.

మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్సీ

ధర్పల్లి: మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకులు అరికెల నర్సారెడ్డి దీక్ష శిబిరం వద్దకు వెళ్లి తమ మద్దతును తెలిపారు. కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సిరికొండలో..

సిరికొండ: పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఎండీఎం కార్మికులు డిమాండ్ చేశారు. తహసీల్ కార్యాలయ ఆవరణలో సమ్మెలో భాగంగా బుధవారం ధర్నా చేశారు. కార్మికులు బుచ్చవ్వ, ఎర్రన్న, ప్రమీల, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

పూజా సామగ్రి దుకాణం వేలం

నిజామాబాద్ సిటీ: నగరంలోని నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 18న టెంకాయలు, పూజా సామగ్రి దుకాణం బహిరంగ వేలం వేస్తున్నట్లు ఆలయం ఈవో వేణు బుధవారం తెలిపారు. 18న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం జరుగుతుందని, ఈ దుకాణం కాలపరిమితి 1 ఆగష్టు 2023 నుంచి 31 జూలై 2024 వరకు ఉంటుందని, వేలంలో పాల్గొనే వారు రూ.20 వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

గంగపుత్ర సంఘం కమ్యూనిటీ భవనానికి భూమిపూజ

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూ(ఏ) గ్రామంలో బుధవారం గంగపుత్ర సంఘం కమ్యూనిటీ భవనానికి మండల జెడ్పీటీసీ సుమలతా గోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శేఖర్‌గౌడ్‌లు భూమిపూజ చేశారు. సంఘం కార్యదర్శి ఎన్ బాగయ్య, సంఘం ఉపాధ్యక్షుడు మోస్రా సాయిలు, మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాగర్తి బాగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఐక్యవేదిక నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, రాష్ట్ర కోశాధికారి సిలివేరి గణేశ్ సమక్షంలో బుధవారం జిల్లా కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా బెజుగం నర్సింలు, కార్యనిర్వాక అధ్యక్షుడిగా బాస రామలింగం, ఉపాధ్యక్షులుగా సిలివేరి శంకర్, చిట్ల శ్యామ్‌సుందర్, బాసం రాజేందర్, భోగ రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా కన్నెపల్లి ప్రసాద్, కార్యనిర్వాక కార్యదర్శిగా ఎర్రగుంట లక్ష్మణ్, తదితరులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు నియమకపత్రాలను జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు దీకొండ యాదగిరి తదితరులు అందజేశారు. రాపెల్లి గురుచరణం, అందె నరేందర్, బింగి ప్రకాష్, గోనే సోమయ్య తదితరులున్నారు.

ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్..

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ ప్రింటింగ్ ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులతో బుధవారం నగర మేయర్ నీతూకిరణ్ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ధర్మపురి, న్యాలం రాజు, నాయకులు అరుణ్, అంతరెడ్డి దేవేందర్, రాజు, రవి పాల్గొన్నారు.

తన్నుకున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు



నిజామాబాద్‌నాగారం: పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం ఎన్‌టీఆర్ చౌరస్తాలో బుధవారం జరిగింది. ఇదే సమయంలో మేయర్ దండు నీతూకిరణ్ భర్త అనుచరులు బబ్లూ, సుంకరి రవి మధ్య గొడవ జరిగింది. ఇద్దరు ఒక్కరినొకరు దూషించుకుంటూ కొట్టుకున్నారు. ఎమ్మెల్యే తమ్ముడు రాకేష్, మేయర్ భర్త దండు శేఖర్, నాయకులు అందరు కలిసి గొడవను ఆపారు. మీరు కొట్టుకోవడం వల్లే మా పరువు పోతుందంటూ వారించడంతో గొడవ సద్దుమణిగింది. వీరి గొడవకు సంబంధించిన వీడియోలు సామాజిక మధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,800	వెండి (కిలో)	74,800
22 క్యారెట్స్	56,055		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	240
		లైవ్	200
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	120	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	80	100
జీరకాయ	50	70	దోసకాయ	15	30
దొండకాయ	30	60	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	100	120	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	60	80
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

- ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1: మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-10.30, సామజవరగమన(తెలుగు)-1.40, 4.30,7.30,10.30
- స్క్రీన్-2: సామజవరగమన(తెలుగు)-10.45, రంగబలి(తెలుగు)-1.30,7.15, స్పై(తెలుగు)-4.15
- స్క్రీన్-3: భాగ్‌సాలే (తెలుగు)-10.30, మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-1.10, 4.20 7.30 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1: ఆదిపురుష్(తెలుగు)3డీ- 2.15, మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-9.30
- స్క్రీన్-2: మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-12.00, 3.30,7.00,10.30
- స్క్రీన్-3: ఇన్సిడియోస్(తెలుగు)-11.05, 4.45,10.10, సత్యప్రేమ్‌కథ(హిందీ)-1.35, స్పై(తెలుగు)-7.15
- స్క్రీన్-4: మన(తెలుగు)-12.35 6.30, రంగబలి(తెలుగు)-3.35 9.30

దేవి: స్పై(తెలుగు)-11.15 2.15, రుద్రంగి-6.15 9.15

నటరాజ్: మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)

లలితామహల్: రంగబలి

విజయ్: ఆది పురుష్ (తెలుగు)

సంక్షిప్తం

నర్సింగ్‌పల్లి సర్పంచ్‌గా సాయిరెడ్డి బాధ్యతల స్వీకరణ

మోపాల్: నర్సింగ్‌పల్లి సర్పంచ్‌గా సాయిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సాయిరెడ్డి రెండు నెలల పాటు వ్యక్తిగత పనుల నిమిత్తం విదేశాలకు వెళ్లారు. ఆయన స్థానంలో ఉపసర్పంచ్ రాజేశ్వర్‌కు బాధ్యతలు అప్పగించారు. సాయిరెడ్డి తిరిగి వచ్చి బాధ్యతలు తీసుకున్నారు.

ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

ఖలీల్‌వాడి: వర్షాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలపై దృష్టి సారించి ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని టీటీడీపీ నిజామాబాద్ అర్బన్ కన్వీనర్ కోయేడి నర్సింలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నాయకులు ప్రతాప్ రెడ్డి, నాయకులు అంబిక సత్య నారాయణ, తదితరులున్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు భాస్కర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలున్న వారిని జీజీహెచ్‌కు రిఫర్ చేశారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ మండల ఆర్య వైశ్య సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అంతకుముందు మండలంలోని కంజర్ గ్రామంలో సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేశారు. అధ్యక్షుడిగా చారుగొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మార విఠల్, ఉపాధ్యక్షుడిగా మైలారపు నర్సింగ్‌రావు, తదితరులు ఎన్నికయ్యారు. నేతలు రాజు, నర్సింహులు పాల్గొన్నారు.

అంబేద్కర్ పేరు పెట్టాలని వినతి

సుభాష్‌నగర్: నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. సంజీవ్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్కుల పంపిణీ

నిజామాబాద్‌అర్బన్: నాగారంలోని 300 క్వార్టర్స్ జెండా గల్లీ పాఠశాల విద్యార్థులకు బుధవారం వసుధ ఫౌండేషన్ నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి పురుషోత్తంరెడ్డి నోట్ బుక్స్ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు నరేష్, మంజుల, కవిత, శ్రీనివాస్, శైలజ పాల్గొన్నారు.

వరంగల్ సమావేశానికి తరలిన ఎమ్మార్పీఎస్ నేతలు

నిజామాబాద్‌అర్బన్: వరంగల్ జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ అత్యవసర సమావేశానికి జిల్లాకు చెందిన ఎంఆర్‌పీఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఈ అత్యవసర సమావేశంలో చర్చించారు. జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి గంధమల నాగభూషణం పాల్గొని మాట్లాడారు.

14న విద్యుత్ వినియోగదారుల సదస్సు

నిజామాబాద్‌నాగారం: రూరల్ నియోజవర్గ పరిధిలోని పలు మండలాల విద్యుత్ సెక్షన్‌లకు సంబంధించి ఈ నెల 14న విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు రూరల్ ఏడీఈ బాలేశ్ కుమార్ బుధవారం తెలిపారు. రూరల్ మండలంలోని సారంగపూర్ సబ్‌స్టేషన్‌లో ఉదయం 10 గంటల నుంచి సదస్సు జరుగుతుందన్నారు.